తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
13 ఏప్రిల్ 2024
పేజీలు : 08




## మరో రెండు రోజులు వర్షాలు..

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ ఏప్రిల్ 12 (జనంసాక్షి):** రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రెండు మూడు రోజుల కిందటి వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వగా.. ఇప్పుడు ఎండలు తగ్గుముఖం పట్టాయి. బుధవారం నుంచి వాతావరణం చల్లబడటం ప్రారంభించింది. బుధవారం రాత్రి చల్లటి గాలులు వీయగా, గురువారం కూడా అలాంటి వాతావరణమే కొనసాగింది. శుక్రవారం నాటికి రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. సగటున 2 డిగ్రీల నుంచి 5 డిగ్రీల వరకు తక్కువగా నమోదు కావడం గమనార్హం. కాగా, రాష్ట్రంలో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అలాగే మరఠ్వాడ నుంచి మధ్య మహారాష్ట్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. ఇది సముద్ర మట్టం నుంచి సగటున 1.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమైందని వాతావరణ శాఖ వివరించింది. ఈ నేపథ్యంలోనే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించింది. దీని ప్రభావంతోనే రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఒకట్రెండు చోట్ల మోస్తరు వర్షాలు కూడా కురవచ్చని సూచించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వివరించింది. పలు జిల్లాలకు ఆరెంజ్‌తో పాటు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌కు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది.

## చేనేతల సమస్యలని పరిష్కరిస్తా - మాజీ ఎంపీ బూర



**చిట్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి):** చేనేతల సమస్యలని పరిష్కరిస్తానని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు.చేనేత కార్మికుల బరోసా యాత్రలో బాగంగా చిట్యాల పట్టణంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎంపీ ప్రస్తుత బిజెపి ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ హయంలోనే దేశంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రీయ విద్యాలయం,పాస్ పోర్ట్ ఆఫీస్, మల్కాపురంలో ఇండస్ట్రియల్ పార్క్,ఎయిమ్స్, వంటి అభివృద్ధి పనులను పూర్తి చేశానని గుర్తుచేశారు. చేనేత సమస్యల కోసం ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే బిజెపి ప్రభుత్వం చేనేతల సమస్యల గూర్చి పలు సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతల అభివృద్ధిని మర్చిపోయిందని అన్నారు.కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి రాబోతుందని ఈ ప్రాంత నేతన్నల సమస్యలని పార్లమెంట్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగులయ్య, ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాస శ్రీనివాస్, మండల పట్టణ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, గంజి గోవర్ధన్, నాయకులు జయారపు రామకృష్ణ, కన్నెబోయిన లింగస్వామి, గుండాల నరేష్, పల్లె వెంకన్న గోశిక వెంకన్న, పబ్బు వెంకన్న, బానుక ఉదయ్, పలువురు నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**తల్లాడ ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేసే అభ్యర్థికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రజలను కోరారు. శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం, తెలగవరం ,గొల్లగూడెం తదితర గ్రామాలలో కుటుంబ పోషణ నిమిత్తం పొట్టకూటికై చెరువులు పంట కాలువ ల్లలో ఉపాధి హామీ పథకం లో కూలి పనులు చేపట్టిన ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,నాయకులు ,కార్యకర్తలతో కలిసి.పర్యటించి పనుల ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయిమాట్లాడుతూ కూలీలకు మెడికల్ కిట్టు, మంచినీటిసౌకర్యం , నీడ కోసం టెంట్ సౌకర్యం,కూలీల వేతనాల చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కూలీలు చేపట్టిన పనులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు. కూలీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర సమస్యల పరిష్కారం , సత్తుపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ,

మిగతా 2లో..

## పంచదారను పక్కన పెడితే అన్నీ లాభాలే



ఖమ్మం బ్యూరో,ఎప్రిల్12(జనంసాక్షి) మనం రోజూ తయారు చేసే అనేక ఆహార పదార్థాల్లో పంచదార భాగమైపోయింది. ఉదయం టీ లేదా కాఫీ తయారీ నుంచి రాత్రి పడుకునే ముందు వరకు తినే పదార్థాల్లో ఇది ఉండాల్సిందే. పంచదార వల్ల మనకు కలిగే లాభం కన్నా అతిగా తీసుకుంటే వచ్చే నష్టమే ఎక్కువ. చక్కెరను పూర్తిగా పక్కన పెట్టినా ఎలాంటి నష్టం

మిగతా 2లో..

## మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

### కమాండ్ కంట్రోల్ ప్రారంభం




**చర్ల ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు... చర్ల పోలీస్ స్టేషన్లో శుక్రవారం మావోయిస్టుల కుటుంబ సభ్యులతో జరిగిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగాజిల్లా పోలీసులు మరియు 141%ఎఅ, 81ఎఅ% సిఆర్పిఎఫ్ మరియు %జక్రాఖీ% దక్షిణ మండల రేంజ్ ఫీల్డ్ టీం సమక్షంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు అయ్యారు.ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం,స్వార్ధ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర

మిగతా 2లో..

## సెర్ప్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్12(జనంసాక్షి)

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో (%వా%3) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల ఉద్యోగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగినది . కమిటీ ఈ క్రింది విధంగా ఉన్నది. అధ్యక్షులు జంగం లక్ష్మణరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా సురేంద్రబాబు , ప్రధాన కార్యదర్శి రాయల తిరుమలరావు , కోశాధికారి మామిళ్ళ శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు పాలడుగు హరి నారాయణ , కందుకూరి శ్యామ్ కుమార్ , సహాయ కార్యదర్శిలు వల్లూరి కల్పన , బట్టు నాగ పుల్లారావు , మహిళా ప్రతినిధులు ప్రతాపనేని శారద , గుగ్గిళ్ళ అశోక్ రాణి , ప్రచార కార్యదర్శి మాదాసు వెంకటరామారావు , లీగల అడ్వైజర్ పిడమర్తి వెంకటేశ్వర్లు , సమన్వయకర్త ఇనపనూరి సత్య వర్ధన రాజు , గౌరవ సలహాదారులు బీరవల్లి రాంబాబు , ఈ సందర్భంగా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు మాట్లాడుతూ.. మా యూనియన్ పాలక కార్య వర్గ సభ్యుల సహకారంతో జిల్లా , రాష్ట్ర స్థాయి అధికారుల తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న టువంటి సెర్ప్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు . వాటితో పాటు గ్రామీణ పేదరిక నిర్ములనా సంస్థ (సెర్ప్)లోని అన్ని క్యాడర్ల ఉద్యోగ సంఘాల వారితో చర్చించి జిల్లా స్థాయిలో ఐక్యంగా ఉండే బలమైన జాయింట్ యాక్షన్ కమిటీ (జె ఏ సి) ఏర్పాటు లో కీలక పాత్ర పోషిస్తానని , సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ లో కూడా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తెస్తామని అలాగే తెలంగాణా గెజిటెడ్ (టి జి ఓ) , నాన్ గెజిటెడ్ (టి యన్ జి ఓ ) ఉద్యోగ సంఘాల సపోర్ట్ తో నేటికీ పెండింగ్ లో ఉన్న ఐ. ఆర్. సాధించేదుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## పంచదారను పక్కన పెడితే అన్నీ లాభాలే

ఉండదని పైగా మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చక్కెర ఉన్న పానీయాలు, స్వీట్లు, ఇతర పదార్థాలను తినడం మానేస్తే శరీరంలోకి అధికంగా చేరే కేలరీల పరిమాణం తగ్గుతుంది. దీని వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది.చక్కెరను దూరం పెట్టడం వల్ల హైబీపీ, గుండె జబ్బులు సహా ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ముప్పు తగ్గుతుంది.' నోటి ఆరోగ్యం, దంత సంరక్షణ కోసం చక్కెరను దూరం పెట్టడం చాలా మంచింది. చక్కెరతో కూడిన ఆహార పదార్థాలను దూరం పెడితే నోటి సమస్యలు వచ్చే అవకాశం కూడా తగ్గుతుంది.చక్కెర తినడం మానేయడం వల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం కూడా చాలా తగ్గుతుంది. మూడ్ స్వింగ్స్, చిరాకు, కోపం తగ్గుతుంది. చర్మం త్వరగా ముడతలు పడటం తగ్గి కాంతివంతంగా మారుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపుబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

## కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గడిచిన నాలుగు నెలల కాలంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు.దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేసే వ్యక్తిని సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేయనున్న పథకాలను, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి అని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయా గ్రామాల లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాపా సుధాకర్, బొడ్డు వెంకటేశ్వరరావు ,దగ్గుల రఘుపతి రెడ్డి , దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి ,వడ్డే రామారావు, కొమ్మినేని ప్రభాకర్ ,కొమ్మినేని విద్యాసాగర్ ,గుండ్ల వెంకటేశ్వరరావు, తదితరులతో పాటు ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై

కల్లూరు ఏప్రిల్ 12(జనం సాక్షి)

కల్లూరు పట్టణ పరిధిలోని చంద్రుపట్ల రోడ్ వద్ద కల్లూరు మండలం మట్టా యువసేన ఆధ్వర్యంలో ప్రజలు , ప్రయాణికులు బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్వచ్ఛమైన త్రాగు నీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. మండుతున్న ఎండలను, వేసవికాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిరంతరం కొనసాగిస్తున్న కల్లూరు మట్టా యువసేన నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులను అభినందించారు.



## మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





చర్ల.ఎప్రిల్12 (జనం సాక్షి:)

మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు... చర్ల పోలీస్ స్టేషన్లో శుక్రవారం మావోయిస్టుల కుటుంబ సభ్యులతో జరిగిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగాజిల్లా పోలీసులు మరియు 141%ఎఅ, 81ఎఅ% సిఆర్పిఎఫ్ మరియు %జ౯ాఖీ% దక్షిణ మండల రేంజ్ ఫీల్డ్ టీం సమక్షంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు అయ్యారు.ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం,స్వార్థ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకొని అభివృద్ధి నిరోధకులుగా మావోయిస్టులు వ్యవహారిస్తున్నారని అన్నారు.చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు.వారందరూ తిరిగి జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు. లిఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటు అయ్యారని వెల్లడించారు..చర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా, .కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్ఏరంజిత్, చతిస్గడ్ సుకుమా జిల్లాకు, జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగాఏఅశోక్ మరియు .సుకుమా జిల్లా డోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక ఈరోజు పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.గతంలో పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు రివార్డుల అందజేశారు.ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన దళసభ్యులైన .మడివి కృష్ణ, ఎర్రం పాడు గ్రామం, చర్ల మండలం (04లక్షలు)పూణే%శీ% ఆడమయ్య,అడవి రామవరం గ్రామం గుండాల మండలం (లక్ష రూపాయలు)వెట్టి బీమా,పెంటపాడు గ్రామం,చింతగుప్ప,సుకుమా జిల్లా నకు లక్ష రూపాయల నగదును జిల్లా ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.

**కమాండ్ కంట్రోల్ ప్రారంభం**

మేము సైతం కార్యక్రమంలో భాగంగా చర్ల మండలంలోని వ్యాపారస్తులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు గాను సుమారుగా చర్ల పోలీసు వారికి రూ. 9,50,000/-అందజేశారు.నేరాల నియంత్రణ కొరకు చర్ల మండలంలో మొత్తం 54 సీసి కెమెరాలను ఏర్పాటు చేసి చర్ల పోలీస్ స్టేషన్లో వీటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడమైనది.ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ చేతుల మీదుగా ఈ కమాన్ కంట్రోల్ ను ప్రారభించారు.నేరాల నియంత్రణలో భాగంగా తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో పాత్ర వహించిన చర్ల మండల వ్యాపారస్తులకు,ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,%జ౯ాఖీ 51ఎఅ% అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,141% ఎఅ జ౯ాఖీ% అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్ మరియు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,రమేష్, అశోక్ రెడ్డి,ముత్యం రమేష్ మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మువ్వా ముఖేష్ పుట్టినరోజు వేడుకలు

## వృద్ధులకు దుప్పట్లు - అన్నదానం సేవా కార్యక్రమాలు చేయండి, పేదలను ఆదుకోండి: మువ్వా రామకృష్ణ











మధిర ఆర్సి, ఏప్రిల్ 12.(జనంసాక్షి) : మదిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ పాత్రికేయుడు మువ్వా రామకృష్ణ -లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు చిరంజీవి మువ్వా ముఖేష్ (యు.ఎస్.ఎ)పుట్టినరోజు సందర్భంగా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, అభాగ్యులకు తమ ఆర్థిక సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినారు. మరియు ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం నందు మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులకు అన్నదాన వితరణ చేసినారు.ఈ సందర్భంగా దాతలు మువ్వా రామకృష్ణ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ విశ్వంలో ప్రతి జీవికి శక్తి,సత్తువ నిచ్చేది పరబ్రహ్మ సృష్టించిన అన్న దానమేనని కావున అన్నదానం - పరబ్రహ్మ స్వరూపమని తలంచి మనం సంపాదించే సంపాదనలో కొంత సేవా భావమువలన కలుగుతుందని తన కుమారుడి పుట్టినరోజు వీరి మధ్య జరుపకోవటం చాలా సంతృప్తినిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు ప్రసాదరావు మాట్లాడుతూ చిరంజీవి ముఖేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు అభాగ్యులకు నిరంతర సేవా కార్యక్రమాలు చేపడుతూ వారికి మా వంతు సహకారాలు అందచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి ముత్యాలు, సేవా సమితి సభ్యులు యర్రా లక్ష్మణ్, జంగా నరసింహారెడ్డి, షేక్ జహంగీర్, ఆత్మీయ మిత్రులు కాజా శ్రీనివాసరావు, ఎస్కే ఖాదర్, వేముల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు ఏప్రిల్ 12(జనం సాక్షి): కల్లూరు మండలం లోని ముస్లిం మైనార్టీ ప్రజలు రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ ప్రార్థనలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజారా రహదారి సమీపానగల ఈద్గా వద్ద ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కల్లూరు మండల జడ్పిటిసి కట్ల అజయ్ కుమార్, పలువురు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అభిమానులతోకలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులను ఆత్మీయంగా అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ ప్రేమతో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఆరంభం నుంచి నెల రోజులపాటు ఆధ్యాత్మిక చింతనతో దైవ ప్రార్థనలతో, పవిత్ర ఖురాన్ పఠిస్తూ కఠోర నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టి, ఆకాశంలో నెలవంక దర్శనం అనంతరం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదినం జరుపుకుంటున్న ముస్లిం ప్రజలు ప్రతి ఒక్కరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు కొనసాగిన ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్ల అజయ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, ముస్లిం మైనార్టీ సోదరులు మండల మజీద్ కమిటీ సదర్ సయ్యద్ అలీ, మజీద్ కమిటీ సదర్ ఎండి హనీఫ్, ఎండి ఇస్మాయిల్, ఎస్కే రావు ఫ్, షేక్ కమ్లి, షేక్అబ్దుల్ మున్నా ఫ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, శీలంశెట్టి కిరణ్ కుమార్, మేకల కృష్ణ, రాచమల్ల నాగేశ్వరరావు, యంగల వెంకటేశ్వర్లు పాలడుగు శంకర్రావు, నేపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

## సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ అన్నదానం

కారేపల్లి,ఏప్రిల్12(జనంసాక్షి) : కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం తో ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. యాగశాలలో పూర్ణాహుతి చేసి అనంతరం పతాక ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు వేదపండితులు ప్రకటించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానంకు సహకరించిన ఇల్లందుకు చెందిన ఏపీఎల్ వెజిటేబుల్స్, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్, సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ కు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సాపట్టాబి రామారావు, ఈవో కే.వేణుగోపాలచార్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంలో కృషి చేసిన గ్రామస్తులకు అభినందలు తెలిపారు.

**సింగరేణి మర్చంట్స్ ఆధ్వర్యంలో అన్నదానం**

కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మూడోవ రోజు ఇల్లందుకు చెందిన సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్, ఇల్లందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్, ఉపాధ్యక్షులు మురళీధర్ భూతడా, కార్యదర్శి ఆర్.జగన్నాథం సభ్యులు చందా వీరభద్రం, అభిమన్యు సాహు, వినోద్ లాహోటి, సునీల్ తోత్లా, కందే రమేష్, తాటిపల్లి సుబ్బారావు, రితేష్ గోయల్ శ్యాగోయల్ యెలుగూరి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.





**శాంతి మానవత్వానికి ప్రతీక రంజాన్ - జహంగీర్**

చిట్యాల ఏప్రిల్ 12(జనం సాక్షి): శాంతి మానవత్వానికి రంజాన్ పండుగ ప్రత్యేక అని టిడిపి రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా తన స్వగృహంలో కుటుంబ సభ్యులు మిత్రులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఈరోజు పండుగ జరుపుకుంటున్న ముస్లింలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని అల్లాహ్ ని పార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాహిద్, ఎండి జాహిద్, ఎండి ఆసిఫ్, శానవాస్, అమానుల్లా, ఇంతియాజుద్దీన్, అజీముద్దీన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆదెర్ల రాములు

కారేపల్లి,ఏప్రిల్12(జనంసాక్షి) : కారేపల్లికి చెందిన ఆదెర్ల రాములు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైనారు. దీనికి సంబంధించి గురువారం కారేపల్లిలో జరిగిన సదస్సులో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ ఐలయ్య చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. 1990లో కారేపల్లి మండలంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులలో ఆదెర్ల రాములు ఒకరు. అప్పటి నుండి దళిత, బహుజన సంఘాలతో కలిసి బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. ప్రజాప్రతినిధిగా సొసైటీ డైరక్టర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారంలో చొరవ చూపారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. 34 ఏండ్ల దళిత, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి ఫలితంగా మరింత సేవలందించేందుకు తనను రాష్ట్ర కమిటీకి ఎంపిక చేశారన్నారు. తనకు అవకాశం ఇచ్చిన సంఘంరాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.ఐలయ్యకు ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు..



అనంతగిరి జనంసాక్షి: అనంతగిరి మండల సమాఖ్య నందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులకు మరియు విఓ,ఓబి సభ్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,ఏపిఎం లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో భాగంగా విద్యార్థుల సంఖ్యాబలం పెంచేందుకు,వేసవి సెలవుల కంటే ముందు నుండే విద్యార్థుల నమోదు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో సీసీ లు, వివోఏలు అందరూ హాజరు అయ్యారు..

## ధాన్యం కొనుగోలుని వేగవంతం చేయాలి - డిసిఎస్ఓ

చిట్యాల ఏప్రిల్ 12(జనం సాక్షి): ధాన్యం కొనుగోలుని వేగవంతం చేయాలని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు.చిట్యాల పట్టణం భువనగిరి రోడ్డు లో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎస్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 370 సెంటర్ల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోల్లు జరుగుతున్నాయని ఇప్పటివరకు 8809 మంది రైతుల వద్ద నుంచి 63500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు రవాణా చేయటం జరిగిందని సంబంధిత రైతుల ఖాతాల్లో 12 కోట్ల 66 లక్షల నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అలాగే ధాన్యం కుప్పలపై తార్పలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రతిరోజు ట్యాగ్ చేసి మిల్లింగ్ కి పంపాలని కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,రైతులు సెంటర్ వద్దకు వస్తే వారికి మంచినీటి సదుపాయం మరియు ఎండకి తీవ్రత ఎక్కువ ఉన్నందువలన షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని రైతులు సెంటర్ వద్దకు రాగానే వారి యొక్క పేరు నమోదు చేసుకొని సీనియార్టీ ప్రకారంగా వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు. డి సి ఎస్ ఓ వెంట సివిల్ సప్లై ఆర్ ఐ లింగస్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.



# జార్జ్ ఆలోచనలతో విద్యార్థులు ముందుకెల్లాలి..

## ఖమ్మంలో జార్జ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సదస్సు..

ఖమ్మం ఆర్సి ,ఎప్రిల్12(జనంసాక్షి):
విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, గళం ఎత్తి ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై కొట్లడిన జార్జ్ రెడ్డిని విద్యార్థులు ఆదర్శంగా తీసువాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు.స్థానిక ఖమ్మం నగరంలో జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆకతాయిలు చేస్తున్న ముకదాడులపై తిరుగుబాటు చేసిన ధీరయోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. జార్జి రెడ్డి ఏ మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లు అరాచక పాలన చేసి దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు అమలు చెసే దుర్మార్గ స్థితి నెలకొంది అన్నారు. నేడు మరో దాఫా అధికారంలోకి రావడానికి చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలన్నారు. కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే విధంగా పాకిస్తాన్, చైనా బుచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులకు నేటి విద్యార్థి యువతరం చరమగీతం పాడాలన్నారు. దేశంలో విద్యా రంగాన్ని ధ్వంసం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో శాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లో జపించేటువంటి దుర్మార్గ ఆలోచనలను అడ్డుకోవాలన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఆశ చూపెట్టి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగ లోకాన్ని మోసం చేసిన బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు.

నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే బిజెపి మాత్రం వారి భావజాల వ్యాప్తి కోసం పాఠశాలలో కౌన్సిలర్లు, యూనివర్సిటీలలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో వారి భావజాలం కలిగిన వారిని సరైనా విధానాలు పాటించకుండా డైరెక్ట్ నియమకాలు చేయడం నిరుద్యోగులను మోసం చేయడమేవ ఎన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్యార్థి, యువత, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జార్జి రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక నాయకులు శ్రీను రమేష్ వైష్ణవి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జుల నారప రెడ్డి మృతి పట్ల పలువురు పార్టీ నాయకులు సంతాపం

**హుజూర్ నగర్, ఏప్రిల్ 12 (జనంసాక్షి):**
మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన గుజ్జుల నారపరెడ్డి శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్ధివ దేహం పై పుష్పమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారపరెడ్డి సింగారం గ్రామానికి అనేకసార్లు సర్పంచ్ గా పనిచేశారు. ఆ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే. ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



గాక కూడా రెండు దఫాలుగా పనిచేసి జిల్లాలో అనేక శాఖ గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. వాటికి స్వంత భవనాలను సమకూర్చటంతో పాటు పలు మౌలిక అవసరాలను కల్పించారు. కాంగ్రెస్ పార్టీలో కూడా జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక పార్టీ పదవులు నిర్వహించారు. ఆయన మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో ఉండటంతో పాటు ఆ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఆయన మృతి పట్ల పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, ధర్మోరి వెంకటేశ్వర్లు, శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మంపాడు గ్రామస్తులు

మధిర ఆర్.సి ఏప్రిల్ 12. (జనంసాక్షి)
గత 20 రోజులుగా వేసవి తాపంతో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న ఖమ్మంపాడు గ్రామం వాసుల నీటి దాహార్తిని తీర్చడానికి వైరా నది ఒడ్డున రెండు బోర్లు వేయించి ఖమ్మంపాడు గ్రామానికి నీటి కొరతను తీర్చి గ్రామంలో దొండపాటి వెంకటేశ్వరరావు అపర భగీరథుడుగా నిరూపించుకున్నారు ఎలక్షన్ కోడ్ ఉండటంతో ప్రభుత్వ నిధులు కోసం ఎదురు చూడకుండా సుమారు ఒక లక్ష రూపాయలు అప్పుగాముందుగా ఏటి ఒడ్డున రెండు బోరు పాయింట్ లు దొండ పాటి వెంకటేశ్వర రావు వేయించారు. రెండు బోరు పాయింట్లు నీళ్లు ధారాళంగా రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పుతో ముందుగా బోర్లు వేయించి తర్వాత ప్రభుత్వ నిధులతో వాటిని జమ చేయవచ్చు అనే ఉద్దేశంతో నీటి ఎద్దడి నివారణ కొరకు రెండు బోర్లు వేయించి గ్రామస్తులకు నీటి ఎద్దడిని నివారించినదొండ పాటి కి ఖమ్మంపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# కరువు కాంగ్రెస్ రెండు కవల పిల్లలు

## రేవంత్ సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది- కొండపల్లి శ్రీధర్ రెడ్డి

మధిర ఆర్.సి ఏప్రిల్ 12. (జనంసాక్షి) :
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.ఈరోజు మధిర పర్యటన సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కారు నిలువునా దగా చేసిందని ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమేనని తేలిపోయిందన్నారు. రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై




కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు కాంగ్రెస్ కరువు కవల పిల్లలని అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా రైతన్న పంటలు నిలువునా ఎండిపోతున్నాయని పంట నష్టపరిహారాన్ని ఎకరాకు 25 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల సమయంలో ఊ దరగట్టిన కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేసి తిరుగుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వస్తే కాంగ్రెస్ నాయకులను ఎక్కడకక్కడ రైతులు వ్యవసాయ కూలీలు,నిలదీయాలని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నరేంద్ర మోడీ గారు 400 పార్లమెంటు సీట్లు గెలిచి ప్రధానమంత్రి గా చరిత్ర సృష్టించనున్న నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటులో కూడా బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసినా నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# డా. వాసిరెడ్డి రామనాథం ని కలసిన ఎంపీ నామ నాగేశ్వరరావు

## పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న నామ

మధిర ఆర్సి, ఏప్రిల్12.(జనంసాక్షి):
తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డా. వాసిరెడ్డి రామనాథం గారిని గురువారం నాడు సాయంత్రం మధిర లోని ఆయన నివాసం లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుతం బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సహకరించాలని డా. వాసిరెడ్డి రామనాథం ని కోరారు అలానే టీడీపీ పార్టీతో ఉన్న జ్ఞాపకాలను ఆయన అక్కడ ఉన్న టీడీపీ నేతలతో మాట్లాడుతూ గుర్తు చేసుకున్నారు అనంతరం ఎంపీ నామ ని డా వాసిరెడ్డి రామనాథం శాలువాతో ఘనంగా



సత్కరించారు.కార్యక్రమం లో తాళ్లూరి జీవన్ కుమార్ , టీడీపీ మధిర మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మర్నీడి పుల్లారావు , మల్లాది హనుమంతురావు , రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు , మధిర మున్సిపల్ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు , వాసిరెడ్డి ఉపేందర్ , వినుకొండ కృష్ణమూర్తి , ఐటీడీపీ నాయకులు వేమూరి సునీల్ , వేల్పుల కొండ , మైనీడి జగన్ , వట్టికొండ నాగేశ్వరరావు , పాశం రామనాథం గారు, యడవల్లి నాగభూషణం గారు, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కల్లూరు ఏప్రిల్,12(జనం సాక్షి)
కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రముఖ రైతు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని లక్ష్మీనారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చంద్రుపట్ల గ్రామానికి చేరుకొని కొమ్మినేని లక్ష్మీనారాయణ



భౌతికని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు కాటమనేని బాబురావు,లక్కినేనికృష్ణ, పొట్రు సత్యం దిరిశాల నరసింహారావు కాంతారావు ,బాబురావు దేవరపల్లి వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు. అదేవిధంగా కొమ్మినేని లక్ష్మీనారాయణ భౌతికాయాన్ని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సందర్శించి నివాళులర్పించారు .కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో పాటు టిఆర్ఎస్ నాయకులు. జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, జక్కంపూడి కిషోర్, కే శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

**ఎమ్మెల్యే మందుల, చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



తుంగతుర్తి ఏప్రిల్ 12 (జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని వీరి చేరికలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శాలిగౌరారం మండల కేంద్రం చెందిన సుమారు 150 మంది నాయకులు, తుంగతుర్తి మండల పరిధిలోని కేశవపురం మాజీ సర్పంచ్ మిరియాల అనిత జనార్ధన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, పెద్ద బోయిన అజయ్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ కిట్టు అందజేసిన మణుగూరు సిఐ సతీష్ కుమార్

మణుగూరు, ఏప్రిల్ 12 (జనంసాక్షి):
మణుగూరు మండలం పగిడేరు పంచాయతీ విప్పలగుంట వలస ఆదివాసీ గ్రామంలో సీఐ సతీష్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో కొత్త వ్యక్తులు తిరుగుతున్నట్లుగా ఎవరైనా కనిపిస్తే సమాచారం అందించాలని కోరారు.వలస ఆదివాసి గ్రామమైన విప్పల గుంపు గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడ ఉన్న యువత వాలీబాల్ కిట్ కావాలని అడగగా వెంటనే స్పందించి వారిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి వాలీబాల్ కిట్ అందచేశారు.



## నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి ధాన్యం సేకరించాలి

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**

ఖమ్మం రూరల్,ఏప్రిల్ 12 (జనంసాక్షి):
నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శు క్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాడించిన బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాం గానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

## నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి..

**తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా మాజీ అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్**



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 12
దేవరకొండ పట్టణ కేంద్రంలో సాయి శివ గార్డెన్లో దేవరకొండ నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త ల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా మాజీ అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తమ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం సమావేశంలో చర్చించేందుకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భారీ నీటి పారుదల శాఖా మంత్రి నల్ల మాద ఉత్తమ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్, బాలునాయక్, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూర్ రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ లు హాజరవుతున్నారని అన్నారు. మండలంలోని ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు వివిధ హోదాల నాయకులు విధిగా హాజరై పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బియ్యాన్ని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలి

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**



ఖమ్మంటౌన్,ఎప్రిల్12(జనంసాక్షి)
నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాదిమ్పిచి బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

## జర్నలిస్ట్ కేశవ్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఆర్డీఆర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సీనియర్ జర్నలిస్టు రాపర్తి కేశవ గౌడ్ ను మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఇటీవల గుండె సంబంధిత చికిత్స తీసుకున్న కేశవ్ గౌడ్ ను ఆయన స్వగృహంలో పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్డీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బైరు శైలేందర్ గౌడ్, కక్కిరేణి శ్రీనివాస్, అన్నపర్తి రాజేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కుంభం రాజేందర్, ఆలేటి మాణిక్యం, రాపర్తి సైదులు, రాపర్తి పెద్ద శ్రీనివాస్ తదితరులున్నారు.

## కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ..



మణుగూరు, ఏప్రిల్ 12 (జనంసాక్షి):
మణుగూరు మండల కమ్మ మహాజన సేవ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ చదివే ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 10 వేల చొప్పున పేద విద్యార్థులకు శుక్రవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కమ్మ సేవ సమాఖ్య తెలంగాణ వారి సహకారంతో స్కాలర్ షిప్ చెక్కులను ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10000 చొప్పున రూ 30000 లను మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. కమ్మ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం వారికి చేయూత అందిస్తూ వారి బంగారు భవిష్యత్ బాటిల్ వేస్తోంది.ఇలాంటి అవకాశాన్ని పేద విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి పదిమందికి ఆదర్శంగా ఉండాలని కోరారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ తీసుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ..



మణుగూరు, ఏప్రిల్ 12 (జనంసాక్షి):
మణుగూరు మండల కమ్మ మహాజన సేవ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ చదివే ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 10 వేల చొప్పున పేద విద్యార్థులకు శు క్రవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కమ్మ సేవ సమాఖ్య తెలంగాణ వారి సహకారంతో స్కాలర్ షిప్ చెక్కులను ముగ్గురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10000 చొప్పున రూ 30000 లను మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. కమ్మ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం వారికి చేయూత అందిస్తూ వారి బంగారు భవిష్యత్ బాటిల్ వేస్తోంది.ఇలాంటి అవకాశాన్ని పేద విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి పదిమందికి ఆదర్శంగా ఉండాలని కోరారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ తీసుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### ప్రజలు వడదెబ్బ తగలకుండా

## జాగ్రత్తలు తీసుకోవాలి..

**ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి..ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ..**

తుంగతుర్తి ఏప్రిల్ 12(జనంసాక్షి) : జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికమవుతుండడంతో ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇటుక బట్టి నిర్మాణ కూలీలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి అన్నారు. శుక్రవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిధ గురుకుల పాఠశాలల విద్యార్థులతో పాటు ఇటుక బట్టీల కూలీలకు ఎండాకాలంలో వచ్చే వడదెబ్బలు , మరియు సీజనల్ జ్వరాల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి మాట్లాడారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ... 43 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతున్నడంతో గ్రామాలలో ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిదని, అన్నారు. చెమట ద్వారా నీరు బయటకు ఎక్కువ మొత్తంలో వెళ్లిపోతున్నది కావున ఓ ఆర్ ఎస్, నిమ్మరసం మజ్జిగ కొబ్బరిపాలు త్రాగాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతి ఆశా కార్యకర్త వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు లభిస్తాయని వడదెబ్బ లక్షణాలు వాంతులు, విరేచనాలు, తలనొప్పి, కండ్లు తిరగడం, అలసట తదితర లక్షణాలు ఉంటాయన్నారు. ఎవరికైనా వడదెబ్బ తగిలినట్లయితే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి వెలుతురు బాగా తగిలేటట్లు చేసి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, లకావత్ యాదగిరి, గురుకుల పాఠశాల ఆరోగ్య సిబ్బంది సరిత, కళ్యాణి, వసంత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**నల్గొండటౌన్, ఏప్రిల్ 12(జనంసాక్షి):** నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రచార రథాలని నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగంవర్షిత్ రెడ్డి బిజెపి జిల్లా కార్యాలయం వద్ద ప్రచార రథాలకు పూజా కార్యక్రమం నిర్వహించి భారతీయ జనతా పార్టీ జెండాను ఊపి ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిజెపికి పట్టం కట్టి కుటుంబ రాజకీయాలను బొంద పెట్టాలి, భారతీయ జనతా పార్టీ గెలిచిన వెంటనే యువతకు 50 వేల ఉద్యోగవకాశాలు కల్పిస్తాము 400 సీట్ల మెజారిటీతో అధికారంలోకి రాబోతున్నాము దేశం సురక్షితంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలనతోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి రెడ్డి, పిల్లి రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గాయం భూపాల్ రెడ్డి, దాసోజు యాదగిరచారి, గడ్డం మహేష్, నీరజ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కనకయ్య, యువమోర్చా ప్రధాన కార్యదర్శి కిరణ్, కార్యదర్శి శాంతి స్వరూప్, కనగల్ మండల అధ్యక్షుడు పులకర బిక్షం, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, అనుముల దేవి సుధాకర్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి..

**దుస్స జనార్ధన్ హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్..**



తుంగతుర్తి ఏప్రిల్ 12 (జనంసాక్షి): న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు లో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బార్ అసోసియేషన్ సభ్యులకు సెంట్రల్ గవర్నమెంట్ చేసిన( ఐపిసి. సి ర్ పి సి. ఎవిడెన్స్ యాక్ట్) కు సంబంధించిన న్యాయ శాస్త్ర పుస్తకాలను సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సంక్షేమం ఇన్సూరెన్స్ 41-a సి ర్ పి సి గురించి అడ్వకేట్ ప్రొటెక్షన్ గురించి బార్ కౌన్సిల్లో పోరాటం చేశానని తెలిపారు అనంతరం తుంగతుర్తి బార్ అసోసియే షన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తుంగతుర్తిలో కోర్టు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క బార్ కౌన్సిల్ మెంబర్ సందర్శించిన పాపాన పోలేదని అన్నారు. కానీ దుస్స జనార్దన్ తుంగతుర్తి సందర్శించి న్యాయవాదులకు న్యాయ శాస్త్ర పుస్తకాలను అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి. కోశాధికారి బానోతు ప్రతాప్. సహాయ కార్యదర్శి మల్లెపాక రవికుమార్. కార్యవర్గ సభ్యులు వల్లపు అనిల్ కుమార్. వంగాల నాగరాజు. సీనియర్ న్యాయవాదులు కుంభం రణధీర్. టి హరి చరణ్. జిలకర చంద్రమౌళి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష మెజారిటీ సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలి..

**ఈనెల 14న తిరుమలగిరిలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం..**

**నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం..: శాసనసభ్యులు మందుల సామేలు**



తుంగతుర్తి ఏప్రిల్ 12 (జనం సాక్షి) భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి లక్ష ఓట్లు మెజారిటీ సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో భువనగిరి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో దిశా నిర్దేశం చేసి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను 50 వేల పైగా మెజారిటీ తో గెలిపించిన ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. త్వరలో జరిగే భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ లక్ష ఓట్లు మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 14న తిరుమలగిరిలో తుంగతుర్తి నియోజకవర్గం పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్ ఇన్చార్జి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఎంపీ అభ్యర్థి చామలా కిరణ్ కుమార్ రెడ్డి హాజరై పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అందుగ్గాను యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి వివరించాలన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ%శీ% రాష్ట్రాన్ని దోచుకొని దివాలా రాష్ట్రంగా చేశారని విమర్శించారు. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. ఈ విషయంలో ఓటర్లను చైతన్య పరచాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగానైతే భారీ మెజార్టీతో నన్ను గెలిపించారో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అంతకంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నుండి అంచలంచెలుగా ఎదిగిన ఈ నియోజకవర్గ ముద్దుబిడ్డ శాలిగౌరారం వాసి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని తెలియజేస్తూ, దాని ప్రకారం మనమందరం కలిసికట్టుగా పనిచేసి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను జిల్లా అధ్యక్షులను ఆదేశించినట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ నియోజకవర్గంలో మొదట 13 కోట్ల రూపాయలు ఈ జీ ఎస్ పనులు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో దాదాపు 150 గ్రామపంచాయతీల్లో గాను చిన్న గ్రామ పంచాయతీకి 5లక్షలు, పెద్ద గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయలు చొప్పున కేటాయించి సిసి రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోటా కింద ఎస్ డి ఎఫ్ నిధులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి 10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అందులోనుండి మంచినీటి అవసరాల కోసం ఒక కోటి 75 లక్షల రూపాయలు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. 365 జాతీయ రహదారి నుండి తుంగతుర్తి మీదుగా రావులపల్లి వరకు 16 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించుకున్నామని అందుకు ఆస్పత్రి నిర్మాణంలో జరుగుతున్న పనులే నిదర్శనం అన్నారు.ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొంటామని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, పెద్ద బోయిన అజయ్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.